

నాళం భీమరాజు వీధిలోని **వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామి**


టౌన్ హాల్ సమీపంలోని **నిమ్మకాయల మార్కెట్ వద్ద..**


కేవీఆర్ స్వామి రోడ్డు **(నల్లమందు సందు)లో..**


లక్ష్మీవారపుపేటలో **చిరుధాన్యాల వినాయకుడు**


లక్ష్మీవారపుపేటలోని పాత ఆంధ్రాబ్యాంకు **వద్ద బొట్టు బిళ్లల గణనాథుడు**


కడియపులంక రామాలయం వీధిలో ఏర్పాటు చేసిన నాణేల గణపతి


రాజేంద్రనగర్‌లోని 12 కుళాయిల వద్ద నాణేల వినాయకుడు

వచ్చాడయ్యో స్వామి..


పుష్కరాల రేవు వద్ద రాజమహేంద్రి గణేశ్ ఉత్సవ కమిటీ మండపంలో పూజ నిర్వహిస్తున్న జక్కంపూడి రాజా దంపతులు

- పూజలందుకుంటున్న గణపతి
- వాడవాడలా మండపాల ఏర్పాటు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భక్తిశ్రద్ధలతో నవరాత్ర ఉత్సవాలు
- వివిధ ఆకారాల్లో దర్శనమిచ్చిన గణనాథుడు

సీటీఆర్ఐ: భక్తుల పూజలందుకోవడానికి వినాయకుడు భూమికి తరలివచ్చాడు. వాడవాడలా ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుతీరాడు. వీటితో పాటు ఆలయాల్లో కొలువైన స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం సిటీ, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నగరంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరిపారు. పుష్కర ఘాట్‌లోని నూలుపోగుల వినాయకుడు అందరిని ఆకర్షిస్తున్నాడు. రాజమహేంద్రవరంలో అనేక ప్రధాన వినాయక ఆలయాలతో పాటు వీధి వీధిన ఏర్పాటు చేసిన పందిళ్లలో సందడి పెరిగింది. వాటిని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. శృంగేరి జగద్గురు మహా సంస్థానం, శారదా పీఠం, శంకమఠంలో రత్నగర్భ గణపతి నవరాత్ర దీక్షా మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. వంకాయల వారి వీధిలోని అష్ట సిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉత్సాహంగా వేడుకలు

కడియం: మండలంలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్ర ఉత్సవాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా ఉత్సవ పందిళ్లలో వెలసిన స్వామివారికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా పందిళ్ల వద్ద ప్రసాద వితరణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వాతావరణం నెలకొంది. కడియం పోస్టాఫీసు వీధిలోని లక్ష్మీగణపతిని పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం కోలాట ప్రదర్శన, సాయంత్రం వేంకటేశ్వరస్వామివారి సేవ ఆకట్టుకున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు దర్శించుకుని, పూజల్లో పాల్గొన్నారు.

నాణేల గణపతి

కడియపులంక రామాలయం వీధిలో ఏర్పాటు చేసిన విజయ గణపతి స్వామి ఆకట్టుకుంటున్నాడు. రూ.8,600 విలువైన రూపాయి, ఐదు రూపాయల నాణేలతో ఈ విగ్రహాన్ని రూపొందించారు. స్వామివారి ఉత్సవాల 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మట్టితో రూపొందించిన విగ్రహానికి నాణేలను అతికించినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.


ఆర్యాపురం సత్యనారాయణస్వామి గుడిలో 22 అడుగుల విగ్రహం

క్లుప్తంగా

అలరించిన చమత్కార శ్లోకాలు

సీటీఆర్ఐ: అమర వాఙ్మయంలో చమత్కార శ్లోకాలకు విశిష్ట స్థానం ఉందని, ఈ శ్లోకాలు పండిత, పామరులను అలరిస్తాయని కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల సంస్కృత అధ్యాపకురాలు డాక్టర్ ప్రభల శ్రీవల్లి అన్నారు. గోదావరి గట్టున ఉన్న ఆంధ్ర యువతి సంస్కృత కళాశాలలో 54వ సరస్వతీ సపర్యా మహోత్సవాలలో భాగంగా గురువారం ప్రభల శ్రీవల్లి చమత్కార శ్లోకాలపై ప్రసంగించారు. అనంతరం ఆమెను కళాశాల తరఫున సత్కరించారు.

మాతృభాషతో సర్వతోముఖాభివృద్ధి

సీటీఆర్ఐ: వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి మాతృభాష ఎంతో దోహదపడుతుందని తెలుగు పాటల రచయిత, ఆంగ్లోపన్యాసకుడు డాక్టర్ నూజిళ్ల శ్రీనివాస్ అన్నారు. ఉపాధి దిశగా తెలుగు అనే అంశంపై గురువారం ఎస్‌కేవీటీ ప్రభుత్వ కళాశాలలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు మాటల పండగ ఏడో రోజు కార్యక్రమంలో భాగంగా తెలుగు సారస్వత పరిషత్ కళా గౌతమి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సభకు తెలుగుశాఖాధిపతి డాక్టర్ పీవీబీ సంజీవరావు అధ్యక్షత వహించారు.

దివ్యాంగులకు న్యాయం చేయాలి


శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేస్తున్న ముత్యాల పోసికుమార్, పలివెల రాజు

ధవళేశ్వరం: దివ్యాంగులకు న్యాయం చేయాలంటూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ అధికారి ఏవై శ్రీనివాసులుకు గురువారం కాకినాడలో వినతి పత్రం అందజేసినట్లు అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి ముత్యాల పోసికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సదరన్ రీ వెరిఫికేషన్‌లో భాగంగా వైకల్య శాతాన్ని తగ్గించడం బాధాకరమన్నారు. దీనివల్ల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల వేదిక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

రాజమహేంద్రవరం సిటీ: రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని రాజమండ్రి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అల్లంపల్లి రామకృష్ణ అన్నారు. ఇండియన్ లాయర్ల అసోసియేషన్ (ఐఎల్ఏ) ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 తేదీల్లో గుంటూరులో మహాసభలు జరగనున్నాయి. ఆ కార్యక్రమ పోస్టర్‌ను గురువారం ఆయన రాజమండ్రి బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఐఎల్ఏ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు టి.పృథ్వీరాజు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఐఎల్ఏ అధ్యక్షుడు కొత్తూరి ఆనంద్ కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

30న విశాఖపట్నంలో మహిళల దీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న కేశన శంకరరావు

సీటీఆర్ఐ: ఓబీసీ మహిళలకు సబ్ కోటానిస్తూ సవరణ చేసిన తర్వాతే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలంటూ ఈనెల 30వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే ఒక్క రోజు మహిళల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయి జనగణనలో కులగణన జరిగి, ఆపై నియోజకవర్గాల పునర్విభజన చేసిన తర్వాతే మహిళా రిజర్వేషన్లను అమలు జరపాల్సి ఉందన్నారు. భారతీయ ఆధిపత్య, పెత్తందారీ సమాజంలో ఓబీసీలు మొత్తంగా సామాజిక అణచివేతకు, ఆర్థిక దోపిడీకి గురై, అన్ని రంగాలలో అన్ని విధాలా వెనుకబడి ఉన్నారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమావేశంలో దొమ్మేటి సోమశంకర్, నరవ గోపాలకృష్ణ, సప్పా వెంకట రమణ, ఏవీవీ సత్యనారాయణ, బిల్డర్ చిన్న, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాట ముహూర్తం

కడియం: మండల కేంద్రమైన కడియం దేవీచౌక్‌లోని కనకదుర్గమ్మ నవరాత్ర ఉత్సవాలకు గురువారం రాట ముహూర్తం చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏటా అమ్మవారి ఉత్సవాలను విశేషంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా రాట ముహూర్తం చేసి పనులను ప్రారంభించారు. నవరాత్ర ఉత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

శిక్షారత్న అవార్డుకు మంజుల ఎంపిక


పన్యాల మంజుల

సీటీఆర్ఐ: రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్ (స్కూల్ అసిస్టెంట్)గా పని చేస్తున్న పన్యాల మంజుల 2025 సంవత్సరానికి గాను శిక్షారత్న అవార్డుకు ఎంపికయ్యారు. రాజమహేంద్రవరానికి చెందిన ఆమె 30 ఏళ్లుగా వివిధ పాఠశాలల్లో పనిచేస్తూ.. విద్యార్థులు ఇంగ్లిష్‌పై పట్టు సాధించేందుకు విశేష కృషి చేస్తున్నారు. ఈ మేరకు హ్యూమన్ రైట్స్, యాంటీ క్రైమ్ అసోసియేషన్ శిక్షారత్న అవార్డుకు ఎంపిక చేసింది.

ఆర్టీసీ ఉద్యోగులకు అభినందన


ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపోలో అత్యధిక కేఎంపీఎల్, అత్యధిక ఈపీకే తెచ్చిన డ్రైవర్లు, కండక్టర్లకు డిపో ఆవరణలో గురువారం అభినందన సభ నిర్వహించారు. డిపోలో అత్యధిక కేఎంపీఎల్ తెచ్చిన ముగ్గురు డ్రైవర్లు, అత్యధిక ఈపీకే తెచ్చిన ఐదుగురు కండక్టర్లు, ప్రతిభ కనబరిచిన ఇద్దరు గ్యారేజీ సిబ్బందికి డిపో మేనేజర్ మాధవ్ ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అజయ్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ శంభాజీరావు కన్నుమూత


మద్దిపోటి శంభాజీరావు (ఫైల్)

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరు మాజీ సర్పంచ్ మద్దిపోటి శంభాజీరావు (76) బుధవారం కన్నుమూశారు. ఆయనకు భార్య గంగాభవాని, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బొమ్మూరు గ్రామానికి నాలుగు సార్లు సర్పంచ్‌గా దాదాపు 28 ఏళ్ల పాటు సేవలందించారు. మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావుకు అత్యంత సన్నిహితుడు.

బొమ్మూరులో విషాద ఛాయలు

మాజీ సర్పంచ్ శంభాజీరావు మృతితో బొమ్మూరులో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయన మరణవార్త తెలియగానే పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చి భౌతిక కాయాన్ని సందర్శించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఐన్నీసుపేట కైలాసభూమిలో అంత్యక్రియలు జరిగాయి. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు జక్కంపూడి గణేష్, డీసీసీ మాజీ సెక్రటరీ బొప్పన అప్పారావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బొప్పన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మత్సేటి ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యెనుముల త్యాగరాజు పాల్గొన్నారు.

వామపక్ష పార్టీల ప్రతిజ్ఞ దినం

ప్రకాశం నగర్: విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా గురువారం శ్యామలా సెంటర్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ 2000లో విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణకు చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న చర్యలను వ్యతిరేకిస్తూ చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా బషీర్‌బాగ్ ప్రాంతంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ దాదాపు 25 ఏళ్ల తర్వాత కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో మరో విద్యుత్ ప్రైవేటీకరణకు సిద్ధమవుతోందన్నారు.

క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి

రాజమహేంద్రవరం సిటీ: ఎల్ఆర్ఎస్ అమెండ్‌మెంట్స్ 2025పై రుడా పరిధిలోని పంచాయతీ సెక్రటరీలు, లైసెన్సు టెక్నికల్ పర్సన్లకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక రుడా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ ప్రకారం 90 రోజుల్లోగా అనధికార లేఅవుట్ల యజమానులు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్లానింగ్ ఆఫీసర్లు మాట్లాడుతూ అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం గురించి వివరించారు.

సత్తిబాబు మృతికి సంతాపం

కడియం: దామిరెడ్డిపల్లికి చెందిన పెనుమాక సత్తిబాబు మృతికి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీను సంతాపం తెలిపారు. ఆయన గురువారం సత్తిబాబు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ ముద్రగడ జెమి, ఎంపీటీసీ విత్తనాల సాయి, స్థానిక నాయకులు ఉన్నారు.